# నీ కోసమే బదులు పుచ్చుకొని

మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసుకొనెను" ఫిలిప్పీ 2:7

ఈ లోకములో రకరకాల వస్తువులను, వివిధ రకాల మనుష్యులను మనము చూస్తుంటాము. అవసరము కల్గినపుడు ఎవరి యొద్దనైన వస్తువులను బదులు తీసుకొంటుంటాము. "ఒక స్నేహితుడు దగ్గరకు అర్థరాత్రివేళ తన స్నేహితుడు ఇంటికి వచ్చినాడు. ఆ సమయంలో తినడానికి ఏమిలేనందున ఆ స్నేహితుడు మరో స్నేహితునియొద్దకు వెళ్ళి, నాకు మూడు రొట్టెలు బదులిమ్ము' నా స్నేహితుడు ప్రయాణము చేయుచు మార్గములో నా యొద్దకు వచ్చియున్నాడు, అతనికి పెట్టుటకు నా యొద్ద ఏమిలేదని చెప్పెను" (లూకా 11:5-6) ఒక స్నేహితుని కోసము, మరో స్నేహితుడు రొట్టెలు 'బదులు తీసుకోవడములో ప్రేమ అనేది కనబడుతుంది. అదేవిధముగా మన స్నేహితుడైన యేసుక్రీస్తు మనకొరకు ఏమి బదులుపుచ్చుకున్నాడో ఆలోచించండి. (యోహాను 15:14-15)

## 1. బదులు పుచ్చుకున్న పశువుల శాలలో జన్మించెను

లూకా 2:7 బెత్లహేము గ్రామము జనసందడిచే కిక్కిరిసిపోయింది. నజరేతు నుండి బెత్లహేమునకు 122కి. మీ. గాడిదమీద ప్రయాణం చేసి ప్రజాసంఖ్యలో వ్రాయబడుటకు గర్భవతి యైన మరియ వచ్చెను. ఆమె ప్రసవదినములు నిండెను. కాని బెల్లెహేములో ఎక్కడ స్థలములేదు. సత్రములో కూడ స్థలము లేదు. అపుడు బదులుపుచ్చుకున్న పశువుల శాలలో యేసు జన్మించెను,, పశువుల పాక దుర్వాసనతో నిండివుండెను. అయిన నీ కోసమే యేసు భరించెను.

## 2. బదులు పుచ్చుకున్న పడవలో బోధించెను

మత్తయి 13:2 బహుజనసమూహము తన యొద్దకుకూడి వచ్చినందున ఆయన దోనె ఎక్కి కూర్చుండి బోధించెను', మనుష్య లందరికి యేసు బోధ అవసరము. జనమంతా ఆయన మాటల కొరకు ఎదురుచూస్తున్నారు. పడవను బదులు తీసుకొని, ఆ పడవ ప్రసంగ వేదికగా మార్చుకొని ఎన్నో బోధలు చేశాడు. యేసుబోధ, ప్రతిబాధను, తీసివేయును. యేసుబోధ ప్రతి ఒక్కరికి బ్రతికించును....

## 3. బదులు పుచ్చుకున్న ఇంటిలో బస చేసెను

మత్తయి8:20 'నక్కలకు బొరియలను, ఆకాశపక్షులకు నివాసములు కలవుగాని మనుష్యకుమారునికి తల వాల్చుకొనుటకైనను స్థలము లేదని "యేసు చెప్పెను. బసచేయటానికి ఇల్లు అవసరము, యేసు తన పరిచర్యలో బసచేయటానికి ఇంటిని బదులుపుచ్చుకున్నాడు... యేసు పట్టణమునుండి బయలుదేరిబేతనియకు వెళ్ళి అక్కడ బసచేసెను. (మత్తయి 21:7)

## 4. బదులు పుచ్చుకున్న గాడిద మీద ప్రయాణము చేసెను

మత్తయి 8:20 యేసు యెరుషలేముకు ప్రయాణము చేయడానికి 'గాడిద' ను బదులుపుచ్చుకున్నాడు. తనకు స్వంతగా వాహనాలు ఏమియలేవు, గాడిదను వాహనముగా ఉపయోగించు కున్నాడు. ఎంతో విలువైన, శ్రేష్టమైన వాహనములు ఉండినప్పటికీ, బరువులు మోసే గాడిదను తన వాహన ముగా వాడుకున్నాడు. ప్రవచనమును పరిపూర్ణముగా నెరవేర్చినాడు (జెకర్యా 9:9)

## 5. బదులు పుచ్చుకున్న మేడగదిలో చివరి భోజనము చేసెను

మత్తయి 21:2-3 యేసు తన శిష్యులతో కలసి భోజనము చేయటానికి 'మేడగది'ని బదులుపుచ్చుకున్నాడు. శిష్యులతో చివరి సారిగా భోజనము చేసింది ఇక్కడే! ఇది ప్రభువు రాత్రి భోజనము అని ఇది సమూహిక భోజనమని, లేది ప్రభువు సంస్కారభోజనమని అన్నారు. ఈ సహవాస విందులో పాల్గొన్నవారు ధన్యులు.

## 6. మనకు బదులు శరీరమందు శ్రమలు భరించెను

2కొరింది5:21,1పేతురు 4:1..క్రీస్తు శరీరమందు శ్రమవడెను. మనకు శారీరక శ్రమలు, మానసికశ్రమలు, ఆధ్యాత్మిక శ్రమలు మనమీద వడవలసి యుండెను. ఆ శిక్ష మనందరము భరించవలసియుండెను. కాని యేసే మనకు బదులుగా బాధలు భరించెను, భరించెను, దెబ్బలు పొందెను,(యెషయ52:5) మన శరీరము నలిగిపోకూడదని తను నలుగగొట్టబడెను.

## 7. బదులు పుచ్చుకున్న'సమాధి'లో పాతి పెట్టిరి

మత్తయి 27:59-60 యేసు చనిపోయిన తరువాత అరిమతయి యేసేపు సమాధిలో యేసును పాతిపెట్టిరి. తనకు సొంత సమాధి కూడ లేదు. 'యేసుని బదులు పుచ్చుకొనిన సమాధిలో పాతిపెట్టారు. యేసు జన్మించినది మొదలు కొని సమాధికి పోయెంత వరకు అన్ని నీ కోసము బదులు పుచ్చుకున్నాడు. యేసుకోసము నీవేమి చేస్తావు?